


Thank you very much for sending the new Issue in time. So kind of you to include my 2cents contribution to Kaumudi. Thrilled to hear that it's published in Prestigious Online Magazine KOUMUDI.

Special comment I could directly see the cover page "Beautiful" face with her eyes waiting for some one...you have wonderful taste and brings back back all the memories from past! Seems many Sydney Telugu People are already familiar with "Koumudi" and I wish you all the best for your future endeavors.

I am eagerly waiting to get free time to go through, your "ekkadunnavu Nestam" and rest of the articles by accomplished writers.
Once again thanks for being in touch with your hectic schedules..Kaumudi deadlines.

***Jayaravichandra, Sidney, Australia***

Chilman kavithwam chaala baagundi, meeku naa manaspooraka namaskaaraalu. Kaumudi excellent gaa undi memu mee venta vunnaam meeru ilaagey kona saagisthey marinni hridayaalu docha galaru. all the best.

***NARSIMHA MURTHY, BANAGLOTRE***

I am very happy to know that you are the Editor for Tana Patrika. I can see the improvement in the quality of the magazine. Its fantastic! Also, Koumudi is unparalelled. I have been following it right from start.
One thing I wanted to mention was the story Pratibimbalu by Sri Nanduri Srinivas in the April 2007, KOUMUDI . It is excellent. After reading that, I sat back and thought for about an hour! It is very true and very well written. Stories with a sAmAjika prayOjanam like this should be encouraged. I want to write a congratulatory mail to the author. If you have his mail ID, can you kindly forward it?
I look forward to your Koumudi magazine on the 1st of every month! Keep up the good work!—

Affectionately.........***Umadevi , Huston, TX***

Just now i have seen Koumudi December Edition. Chaala Adhbuthamga vuundi. Chakkati bhshatho intha manchi pathrika prachuristhunnanduku thanks. Waiting eagerly for January issue. Advance Birthday Wishes to "Koumudi".

***Vaidehi Murali, Bangalore***

‘వచ్చే సంచిక నుంచీ అని మీరు ఊరించిన శీర్షికలని మోసుకొచ్చే జనవరి సంచిక ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నాము..

*శకుంతల, సత్యప్రియ, షికాగో*

మొదటి పుట్టినరోజు సందర్భంగా ‘కౌముది‘ మా హృదయపూర్వక శుభాకాంక్షలు

*రెడ్డి సత్యారావు , విజయవాడ*

గోవర్ధన ప్రసాద్, మచిలీ పట్నం
విజయవాణి, అమల, కనెక్టికట్
పి.విశ్వనాథ్, బెంగుళూరు
బేతవోలు సత్యవతి, ఆస్ట్రేలియా
అమంచర్ల రూప్‌కుమార్, కెనడా

కౌముది విడుదలైందన్న ఇ-మెయిల్ రాగానే చదివేది మీ సంపాదకీయం.. చక్కటి ప్రశాంత సాయంకాలం సమయంలో ఒక ఆత్మీయ నేస్తం మనసుకి దగ్గరగా చెప్పే మంచి కబుర్లలా మమ్మల్ని అలరిస్తాయి మీ మాటలు.. ప్రతి నెలా ఎంతో పాజిటివ్ ఔట్ లుక్ తో రాసే వాక్యాలు మమ్మల్ని ఆకట్టుకోవడమే గాక, ఆలోచింప చేస్తున్నాయి.. ఆచరణకి అతి దగ్గరలో ఉంటున్నాయి. ధన్యవాదాలు

టి. ఎస్. మాధురి, రమ - హైటెక్ సిటీ, హైదరాబాదు.

డిసెంబర్ నెలలోని సుగుణ గారికథలో స్పష్టత అంతగా కనిపించలేదు శైలి పరంగా బావుంది కానీ ఇంకొంచెం వివరంగా కథాంశాన్ని నడిపిస్తే బావుండేది.

ఆత్మకూరి జయదేవ్ బాబు - కెనడా

'కంటే కూతుర్ని కను' కథ ,క్రిందటి నెలల్లో ప్రచురితమైన వారణాసి నాగలక్ష్మి గారి కథ 'మేఘన' కీ పూర్తి విరుద్ధంగా వుంది. ఐనా రచయిత్రి చెప్పిన పాయింట్ ఒక కోణంలో సబబుగానే ఉంది. ఈ రెండూ కథల్నీ పోల్చి చూస్తే తెలిసేదేమిటంటే.. ఈ ప్రపంచంలో ఏ దృక్కోణమూ ఆబ్సల్యూట్ కాదు. ప్రతిదీ సాపేక్షమే. ఎవరి అనుభవాలని బట్టి వారు స్పందిస్తారు. ఆ అనుభవాలు మనకి దగ్గరగా ఉంటే 'ఔను నిజమే సుమా' అనిపిస్తుంది. లేకుంటే 'ఏమో..ఇలా ఉంటుందా ' అనిపిస్తుంది. రాజ్యశ్రీ గారి రచనా శైలి చాలా సరళంగా ఉంది.

వేమూరి విశ్వేశ్వర శర్మ , అబుదుబాయ్

నాదెళ్ళ అనూరాధ గారి కవిత చాలా బావుంది. ఈ రోజుల్లో తలి దండ్రులు పిల్లల మీద పెడుతున్న ఒత్తిళ్ళని సునిశితమైన కోణంలో విశ్లేషించింది. లోగడ మీరు బహుమతి ఇచ్చిన నండూరి శ్రీనివాస్ గారి కథకీ , దీనికీ వస్తువు విషయంలో దగ్గర పోలికలున్నాయి. దీన్ని బట్టి ఆధునిక కాలంలో ఈ కాంపిటీషన్ ఒత్తిడి, యువతీ యువకుల మనసుల్లో తల్లిదండ్రుల పట్ల ఎలాంటి భావాల్ని పెంపొందిస్తోందో తెలుస్తోంది. ఈ ఒత్తిడీ, ఉరుకులూ, పరుగులూ..ఎప్పటికి తగ్గుతాయో. మళ్ళీ యువతీ యువకులు సారవంతమైన జీవితాల్ని గడిపే రోజులు ఎప్పుడొస్తాయో..

ఆదిమధ్యం సుందరమ్మ - రాంచో కార్డోవా, కాలిఫోర్నియా

మొత్తానికి ప్రేమలేని చోటు సీరియల్ ని ఊహకందని విధంగా ముగించారు రచయిత్రి. ముగింపు వాక్యాలు కూడా బావున్నాయి. 12 నెలల్లో ఇంత సస్పెన్స్ కొనసాగిస్తూ , అందర్నీ ఆకట్టుకుంటూ వ్రాయడం..రియల్లీ గ్రేట్ ఆర్ట్..! మళ్ళీ హేమ గారి కలంనుంచీ వచ్చే రచనలకోసం ఎదురుచూస్తుంటాము..

మండవ మాధవీలత, అటామిక్ సిటీ, ఐడాహో

'ప్రేమలేని చోటు' ముగించాక మనసు భారంగా ఐంది. కథానాయిక నిర్ణయం చాలా దృఢమైంది.. అలా మిగిలిపోవడానికి ఎంతో మానసిక స్థైర్యం కావాలి. బహుశా ఆమెకి ఎదురైన అనుభవాలే ఆమెకాశక్తి నిచ్చాయేమో..!
చక్కటి టి.వి. సీరియల్ గా చెయ్యొచ్చు ఈ సీరియల్ ని..

*కె.ఎల్.వి. లక్ష్మీపతి - ముంబాయి*

'విజేత' లో కిట్టు కొల్లూరి గారి గురించిన వ్యాసం బావుంది. మా అక్కయ్య ఉమారామారావు గారి శిష్యురాలు. కిట్టుగారు వారి కుమారుడే అని తెలుసుకుని చాలా ఆశ్చర్యం , ఆనందం కలిగాయి. కిట్టుగారు చెప్పిన మేనేజ్-మెంట్ ప్రిన్సిపుల్స్ కూడా బాగా నచ్చాయి. మీరు కేవలం వారి జీవిత చిత్రణే కాకుండా ఇలా వారు నమ్మి చరించి విజయంసాధించిన భావాలనీ. సిద్ధాంతాలనీ హైలైట్ చెయ్యడం ఈ వ్యాసాన్ని ఎంతో ఉపయోగకరంగా తీర్చిదిద్దుతోంది.

*కొండవీటి శ్రీధర్, వెస్ట్ కొవినా, కాలిఫోర్నియా*

ఈ నెల 'మొదటి సినిమా' లో ప్రచురించిన శ్రీనివాస రెడ్డి గారి జీవితకథ ఇంతవరకూ మీరు ప్రచురించిన ఇంటర్వ్యూలన్నింటిలో హైలైట్ గా నిలిచిపోతుంది. ఎవరు రాశారో కానీ వ్రాసే విధానం, శైలీ అద్భుతంగా ఉన్నాయి. అపజయాలలోంచి, కన్నీళ్ళలోంచీ ఎదిగిన వారి అనుభవాలు ఎన్నో గుణపాఠాలు నేర్పుతున్నాయి. ..యు ఆర్ డూయింగ్ ఎ వండర్ ఫుల్ సర్వీస్ టు తెలుగు కమ్యునిటీ.. హేట్సాఫ్..

*ఎస్. చిరంజీవి , న్యూఢిల్లీ*

ఈ నెల 'మొదటి సినిమా' 'అంతరంగ తరంగాలు' 'అసామాన్యులు' మూడూ మనసుని తట్టిలేపాయి. కరుణ రసం నిండిన మూడు కథలూ మనసుమీద చెరగని ముద్రవేశాయి. కొలకూరి ఇనాక్ గారు తన గతాన్ని వివరించిన విధానం అనితర సాధ్యం..! ఈ లోకంలో ఎంతమంది ప్రతిభావంతులు ఎన్ని అగాధాలు దాటి ప్రయాణించారో అనిపించింది వారి కథ చదవగానే.. ఇలాంటి చక్కటి శీర్షికల్ని గుది గుచ్చి మాకు అందిస్తున్న మీకృషి కి మా జోహార్లు..!

*- కె.వి.పద్మలత , న్యూజెర్సీ*

'అ'సామాన్యులు చదివాక చాలా సేపు తేరుకోలేకపోయాను..

*హనుమంత రెడ్డి , వరంగల్*

భక్తిగిరి నెమ్మది నెమ్మదిగా మమ్మల్ని తన వైపుకు లాగేస్తోంది. కొత్త కోణాల్లో మహాభారత పాత్రలనీ, సంఘటనలనీ విశ్లేషిస్తున్న తీరు అమోఘం..'వసుంధర' గారికి అభివందనాలు..

*రేబాల కరుణాకర్ , డిట్రాయిట్*